క్లుప్తంగా

నేడు నీటి సరఫరా బంద్

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో గురువారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.సమ్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రగుడు ఫిల్టర్ బెడ్ వద్ద పైపులైన్ లీకేజీ మరమ్మతులు కారణంగా తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నారని, ప్రజలు గమనించాలని కోరారు.

ఎంపీడీవోకు వినతి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో వైకుంఠధామ రథాన్ని బాగుచేయాలని ఎంపీడీవో బీరయ్యకు బీజేపీ నాయకులు కార్తీక్‌రెడ్డి, కోల కృష్ణ బుధవారం వినతిపత్రం అందజేశారు. రెండేళ్లుగా వైకుంఠ రథం రిపేరులో ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో ఎవరైనా మృతిచెందితే, పక్క మండలం నుంచి వ్యయ, ప్రయాసలకోర్చి వైకుంఠ రథాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ నిధుల నుంచి మరమ్మతు చేయించాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కోనరావుపేట: మండలంలోని ధర్మారంలోని బోధి యూత్ అధ్యక్షుడిగా దుంద్రపెల్లి అరుణ్ ఎన్నికయ్యారు. బుధవారం సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గసికంటి రవి, కోశాధికారిగా మల్యాల అనిల్, సలహాదారులుగా బొడ్డు శేఖర్, బొడ్డు సంజీవ్, దుంద్రపల్లి సంపత్, కార్యవర్గ సభ్యులుగా దువ్వల అజయ్, బొడ్డు సచిన్, బొడ్డు దేవరాజు, దువ్వల భానుచందర్, దుంద్రపల్లి రవివర్మ, తదితరులను ఎన్నుకున్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో హోమం, ప్రవచనాలు



ఇల్లంతకుంట: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం శ్రీ విష్ణు సేవానందగిరి స్వామి, శ్రీ సద్గురు వీరానంద స్వామి, ప్రవచనాలు చేశారు. ఉదయం మహాగణపతి హోమం, గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం గాలిపెల్లి జంగారెడ్డిపల్లి గ్రామ భజన మండలి బృందం కార్యక్రమాలు నిర్వహించారు.

పనిచేయని ఓపెన్ జిమ్ పరికరాలు




వేములవాడ: మండల పరిషత్ ఆవరణలోని ఓపెన్‌జిమ్ పరికరాలు పనిచేయడం లేదని మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు స్థానికులు బుధవారం విన్నవించారు. నిత్యం యువతులు, యువకులు, చిన్నారులకు ఓపెన్ జిమ్‌కు వస్తున్నారన్నారు. కొన్ని నెలలుగా పరికరాలు పని చేయడం లేదన్నారు. రెండ్రోజుల్లో వీటిని వినియోగంలోకి తీసుకొస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

ఎల్‌వోసీలు మంజూరు

వేములవాడఅర్బన్: పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వారికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎల్‌వోసీలు మంజూరుచేయించారు. కోనరావుపేట మండలం గొల్లపల్లెకు చెందిన బి. సుజాతకు అత్యవసర చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 వేలు, మండలకేంద్రానికి చెందిన ఎల్. సుధాకర్‌కు రూ. లక్ష, మేడిపల్లి మండలం తొంబర్రావుపేట గ్రామానికి చెందిన బి.ఆర్ సుదర్శన్‌కు రూ.2 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. ఈసందర్భంగా వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మరమ్మతులు చేయించాలి



చందుర్తి: మండలకేంద్రంలోని మంచినీటి పైపులైన్ గేట్ వాల్వ్‌ను ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవిశంకర్ పరిశీలించారు. బుధవారం సాక్షిలో ప్రచురితమైన వాట్సాప్ ఫొటో కథనానికి అధికారులు స్పందించారు. లీకేజీ అవుతున్న గేట్ వాల్వ్‌ను మరమ్మతులు చేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు.

స్థలం లేక.. నిలిచిన నిర్మాణం

- మూడేళ్లుగా కొలిక్కి రాని సబ్‌స్టేషన్ నిర్మాణం
- లో వోల్టేజీ సమస్యతో అవస్థలు
- త్వరగా నిర్మించాలని రైతుల విన్నపం



సబ్‌స్టేషన్ స్థలం కోసం ఇటీవల మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న సెస్ డైరెక్టర్ సుధాకర్ (ఫైల్)

బోయినపల్లి: స్థల సమస్యతో మధ్యమానేరు ప్రాజెక్టు నిర్మాణ గ్రామమైన మాన్వాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు మూడేళ్లుగా ముందుకు కదలడం లేదు. మూడేళ్లక్రితం మండలంలోని మాన్వాడలో 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరుచేస్తూ ఎన్‌పీడీసీఎల్ ఉత్తర్వులు జారీచేసింది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.1.50కోట్ల మేర బడ్జెట్ కేటాయించినట్లు సెస్ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలం గుర్తించే విషయం కొలిక్కి రాకపోవడంతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎదురుచూపులు తప్పడం లేదు.

ఓవర్‌లోడ్‌తో అంతరాయం

బోయినపల్లి సెస్ పరిధిలో ఆరువరకు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఇందులో వెంకట్రావుపల్లి 33–11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఒకటి. వెంకట్రావుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి, వెంకట్రావుపల్లి, జగ్గారావుపల్లి, మాన్వాడ, కొత్తపేట, మల్లాపూర్, నర్సింగాపూర్ 9 గ్రామాలు ఉన్నాయి. విద్యుత్ లోడ్ ఎక్కువై తరచూ లో ఓల్టేజీ తదితర విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆస్తి నష్టం జరుగుతోంది. గతంలో నర్సింగాపూర్‌లో రేగుల సాయిలు, ఎలగందుల శ్రీనివాస్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో పెద్దమొత్తంలో మంటలు వ్యాపించి నష్టం జరిగిన సంఘటనలున్నాయి. దీంతో ఎన్‌పీడీసీఎల్ అధికారులు మాన్వాడ, కొత్తపేట, మల్లాపూర్, నర్సింగాపూర్‌తో మాన్వాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మంజూరు ఇచ్చారు. స్థల సమస్య కొలిక్కి రాకపోవడంతో నిర్మాణం జరగడం లేదు.

ఇరిగేషన్ ఆధీనంలో స్థలం

మిడ్‌మానేరు ప్రాజెక్టు నిర్మాణంలో కట్ట పరిసరాల్లో మాన్వాడ పరిధిలో సుమారు వంద ఎకరాల మేర భూమిని ప్రభుత్వం సేకరించగా ఇరిగేషన్ శాఖ ఆధీనంలో ఉంది. సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎకరం మేర స్థలం కావాలని అధికారులు చెబుతున్నారు. అయితే ఇరిగేషన్ శాఖ నుంచి మాన్వాడ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం ఇవ్వాల్సి ఉందని, ఇరిగేషన్ నుంచి సబ్‌స్టేషన్ కోసం స్థలం ఇస్తున్నట్లు లిఖిత పూర్వకంగా లేఖ ఇవ్వాలని చెబుతున్నారు. మండల సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్ పలుసార్లు రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామస్తులు సబ్‌స్టేషన్ నిర్మాణానికి నాయకులు, అధికారులకు వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో సబ్‌స్టేషన్ మంజూరైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఇంకా స్థల సమస్య కొలిక్కి రాకపోవడంతో మాన్వాడ, కొత్తపేట, మల్లాపూర్, నర్సింగాపూర్ గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక నాయకులు, అధికారులు స్థలం గుర్తించి మాన్వాడ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు జరిగేలా చూడాలని నాలుగు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంత్రులకు విన్నవించాం



మాన్వాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను స్థలం కోసం విన్నవించాం.అధికారులు స్థలం కేటాయిస్తే నిర్మాణం పనులు జరిగేలా కృషిచేస్తా.

– కొట్టెపెల్లి సుధాకర్, సెస్‌డైరెక్టర్, బోయినపల్లి

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద మాజీ సర్పంచులు



ఎల్లారెడ్డిపేట పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

కోనరావుపేట: మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు అన్నారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఇచ్చిన చలో సెక్రటేరియట్, సీఎం,మంత్రుల ఇళ్ల ముట్టడి పిలుపునేపథ్యంలో మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తెచ్చి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేశారని, 14 నెలలుగా బిల్లులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచులు వెన్నమనేని వంశీ కృష్ణారావు, కదిరె శ్రీనివాస్, ఇస్లావత్ రాములు నాయక్, మాట్ల అశోక్ సంతోష్ ఉన్నారు.

బోయినపల్లి: సచివాలయం ముట్టడికి వెళ్తున్న మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెంకట్రావుపల్లి, తడగొండ మాజీ సర్పంచులు బూర్గుల నందయ్య, చిందం రమేశ్‌లను అదుపులోకి తీసుకుని అనంతరం విడిచిపెట్టారు. నాయకులు అక్కెనపెల్లి కరుణాకర్, గుంటి శంకర్ ఉన్నారు.

తంగళ్లపల్లి: ప్రభుత్వం అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌తో చలో సెక్రటరియెట్‌కు వెళ్లనున్న మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వారిని తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు గనప శివజ్యోతి, ఈసరి ఉమరాజు, కొయ్యడ రమేశ్, బాలుసాని పరుశరాములు, ముదారి పోచయ్య, ఆత్మకూరి రంగయ్య, సురభి సరిత నవీన్ రావు, పర్శరాములు ఉన్నారు.

చందుర్తి: చందుర్తి మండల మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని సనుగుల, మూడపల్లి, రామరావుపల్లె, రామన్నపేట, మల్యాల, నర్సింగాపూర్, జోగాపూర్ సర్పంచులు లింగంపల్లి కరుణాకర్, చిలుక అంజిబాబు, ఆయిల్నేని కమలాకర్‌రావు, దుమ్ము అంజయ్య, లక్ష్మీరాజం, రాపెల్లి గంగాధర్, మ్యకల పర్శరాములు లింగంపేట గ్రామ సర్పంచ్ తనయుడు దప్పుల అశోక్‌ను అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం వదిలిపెట్టారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలోని పలుగ్రామాల నుంచి మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్‌లు అజ్మీరా తిరుపతి, భూక్య శంకర్‌నాయక్, నర్సాగౌడ్, కోల నర్సయ్య, రాజునాయక్, పెంటయ్య, ప్రభునాయక్‌ను అరెస్ట్ చేశారు.

కుట్టు శిక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బుధవారం కుట్టు శిక్షణపై అవగాహన కల్పించారు. దీనిపై సర్టిఫికెట్ కోర్సు కళాశాలలో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మీ తెలిపారు. డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులకు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ వాణి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ఇస్తున్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



రుద్రంగి: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అసిస్టెంట్ షెడ్యూల్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి విజయ లక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, రికార్డులను, పరిశీలించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, విద్యార్థులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● **నియామకం**

సిరిసిల్లటౌన్: తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా సిరిసిల్లకు చెందిన గోనె ఎల్లప్ప నియామకమయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ పద్మశాలీ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

● **కవితా సంపుటి ఆవిష్కరణ**

సిరిసిల్లకల్చరల్: హైదరాబాద్ త్యాగరాయ గానసభలో జరిగిన ఓ సాహితీ వేదికపై అతిథిగా జిల్లాకు చెందిన కవి, వ్యాసకర్త చిటికెన కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. కందాళ పద్మావతి రాసిన కవితా సంపుటి ఆవిష్కరణకు ఆచార్య కొలకలూరి ఇనాక్‌తో కలిసి కిరణ్ పాల్గొన్నారు. సమాజంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలను కాపాడుకోవాల్సిన బాధ్యతపై కవితల్లో విశదీకరించారన్నా రు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు కంచర్ల విజయభాస్కర్, డాక్టర్ నాళేశ్వరం శంకరం, గాయని దివాకర్ల సురేఖ, ట్రస్టు బోర్డు చేర్మెన్ కమలాకర శర్మ, వేల్పూరి నరసింహాచార్య, తేరాల సాధన తదితరులు పాల్గొన్నారు.

● **మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

బోయినపల్లి: ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు పరశురామ్ ఎడపల్లి ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ వేతన జీవులకు బడ్జెట్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నాయకులు రాజూరి కిరణ్, మెరుపుల గంగాధర్, రమేశ్, స్వామికుమార్, అనిల్, సుంకపాక ప్రభు, సాయికుమార్, శ్రీనివాసరెడ్డి, అనిల్, బాలయ్య, నవీన్, సారంపెల్లి రాజు తదితరులున్నారు.

ఇల్లంతకుంట: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తంచేస్తూ బీజేపీ మండల నాయకులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చిత్రపటానికి బుధవారం ఇల్లంతకుంటలో క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, మామిడి హరీశ్, ముత్తవ్వ, నాగ సముద్రాల సంతోష్, అశోక్, శ్రీనివాసరెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

● **బాధిత కుటుంబానికి అండగా ఉంటాం**

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన నేత వార్పిన్ కార్మికుడు బిట్ల సంతోష్ కుటుంబానికి చేనేత జౌళిశాఖ అండగా ఉంటుందని కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు తెలిపారు. సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వివరాలు నమోదు చేశారు. బీమా కంపెనీ ద్వారా పరిహారం బాధిత కుటుంబానికి త్వరలో అందించేందుకు చేనేత జౌళిశాఖ అధికారులకు ప్రతిపాదనలు చేస్తామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన ఫౌండేషన్ కోర్సును ఉచితంగా అందించేందుకు బీసీ స్టడీ సర్కిల్ నిర్ణయించింది. ఆర్‌ఆర్‌బీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ తదితర ఉద్యోగ భర్తీలకు సంబంధించిన పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు ఈనెల 9లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందించాలన్నారు. ఇంటర్మీడియెట్, డిగ్రీ పరీక్షల్లో మార్కుల వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఈనెల 12న సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. ఎంపికై 75శాతం హాజరు ఉన్నవారికి ప్రతినెలా రూ.1500 స్టైఫండ్ అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 08723 223004 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

గంభీరావుపేట: మండలకేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి మాత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం గోపూజ, గణపతి పూజ, విశేష అష్ట ద్రవ్య సహిత సహస్ర మోదక గణపతి హోమం నిర్వహించారు.

రేపు ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లిలో శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్స వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నర్ర అంజిరెడ్డి, బాల్‌రాజ్ నర్సాగౌడ్ బుధవారం తెలిపారు. ఉదయం 11.26 గంటలకు హనుమాన్, దత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. శ్రీ రాజు గురుస్వామి, శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బైరోజు అన్వేష్ ఆచార్య, ఉప్పుల అభిలాష్ ఆచార్యలు హాజరవుతారన్నారు. విగ్రహ ప్రతిష్ఠ, పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రెడ్డీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా



కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: జిల్లాలోని రెడ్డీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో బుధవారం సంఘ సభ్యుల సమావేశంలో జిల్లా కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడి స్థానానికి బరిలో ఆరుగురు నిలువగా.. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా సంఘం సభ్యులందరు కలిసి తీసుకున్న నిర్ణయం ప్రకారం ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారం రోజులుగా అధ్యక్ష ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ప్రస్తుతం సింగిల్‌విండో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కృష్ణారెడ్డి ఎన్నికపై బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వరుస కృష్ణహరి, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్‌రావు, నాయకులు అందె సుభాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, నర్సింహులు, పిల్లి కిషన్ తదితరులు అభినందనలు తెలిపారు.

నిధులు మంజూరు

బోయినపల్లి: మండలంలోని 23 గ్రామాలకు సీఆర్ఆర్ (ఎస్సీ సబ్ ప్లాన్) గ్రాంటు కింద రూ.1.60 కోట్లు నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి తెలిపారు.



ముస్తాబాద్: ముస్తాబాద్–పోతుగల్ రహదారి ముస్తాబాద్‌లో ప్రమాదకరంగా ఉంది. ముస్తాబాద్ కూరగాయల మార్కెట్ నుంచి మానేరు కెనాల్ వరకు రెండేళ్ల క్రితం రెండు వరుసల్లో సీసీరోడ్డును వేశారు. రాజిరెడ్డి ఆస్పత్రి నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు రోడ్డు మధ్యలో డివైడర్లు నిర్మించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు గుంతలు వదిలేశారు. డివైడర్లు నిర్మించకుండా, డివైడర్ కోసం తీసిన గుంతలను పూడ్చకుండా వదిలేశారు. దీంతో వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : శాంతయ్య, డీఈఈ, ఆర్‌అండ్‌బీ, సెల్ నెంబర్:9440818420.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి



కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

సిరిసిల్లటౌన్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతుల వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆరోపించారు. కేంద్ర సర్కారు రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం సిరిసిల్ల కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..44 కార్మిక చట్టాలను తొలగించి, 4 కోడ్‌లుగా విభజించి, ఏప్రిల్ 1 నుంచి అమలుచేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరలు అధికం కావడంతో కార్మికులు కొనుగోలు శక్తి కోల్పోతున్నారన్నారు. విదేశీ సిగరెట్ అమ్మకాలను దేశంలో నిషేధించి బీడీ పరిశ్రమను ఆదుకోవాలన్నారు. 1975 అక్టోబర్ 2 నుంచి సేవలందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ఉన్న డబ్బులను కార్మికుల సంక్షేమం కోసమే ఉపయోగించాలన్నారు. అన్ని రంగాల కార్మికులు, రైతుల సమస్యలపై కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ.వేణు, బీడీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేవీ అనసూర్య, దుంద్రపెల్లి రవీందర్, మీసం లక్ష్మణ్, గాజుల.పోశెట్టి, రాముల నర్సయ్య, కోకాపెల్లి శాంత, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

సిరిసిల్లటౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర సర్కారు శీతకన్ను వహిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా నాలుగో మహాసభలు స్థానిక ఆంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మనోజ్, రాకేశ్ సహాయ కార్యదర్శి కల్యాణ్ ఆదిత్య, సాయి భరత్, శివ, అశ్విని, సంజన, వివిధ మండలాల డెలిగేట్స్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు



ఇల్లంతకుంట: పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న రెడ్డి కులస్తులు

కోనరావుపేట: రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇక్కడ కస్తూరి భగవంతరెడ్డి, మ్యాకల ప్రభాకర్, కస్తూరి మధుకర్ రెడ్డి, రాస రవీందర్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, దశరథ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి తదితరులున్నారు.

తంగళ్లపల్లి: రెడ్డి సామాజిక వర్గాన్ని అగౌరవ పరిచేలా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. తంగళ్లపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ఎసిరెడ్డి రాంరెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, తిరుమల రెడ్డి, కృష్ణ రెడ్డి, సత్యనారయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల రెడ్డి సంఘం నాయకులు తీన్మార్ మల్లన్నపై ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మండలరెడ్డి సంఘం అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ కమిటీ

సిరిసిల్లటౌన్: పవర్‌లూమ్స్ వర్కర్స్ యూనియన్ గణేష్‌నగర్ ఏరియా కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షుడిగా అల్లె లక్ష్మీనారాయణ, అధ్యక్షుడిగా బాస శ్రీధర్, కార్యదర్శిగా బూర తిరుపతి, ఉపాధ్యక్షులుగా కొండ దేవేందర్, మిట్టపల్లి అశోక్, బొల్లి మోహన్, సహాయ కార్యదర్శులుగా బండి రాజశేఖర్, ఒడ్నాల రాములు, మంత సంగమేశ్, కమిటీ సభ్యులుగా ఆమంచ శ్రీనివాస్, బైరి రాజు, బింగి ఆనందం, వెంగళ లింగయ్య, కసుకుంట్ల మురళి, వడ్డేపల్లి చంద్రయ్య, సబ్బని శ్రీనివాస్, వెంకటేశంను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడంరమణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దేవదాస్, పోచమల్లు పాల్గొన్నారు.

కోనరావుపేట: నిజామాబాద్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపెల్లి కల్యాణ్‌ను ఎన్నుకున్నట్లు మండల శాఖ అ ధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా నాగరాజు మా దిగ, ప్రధాన కార్యదర్శిగా స్వామి దాస్, కా ర్యదర్శిగా అరవింద్, కార్యవర్గ సభ్యులుగా ర ఘు, రాజు, అనిల్, గోవర్దన్, సురేశ్, మహేశ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఓటరు జాబితా విడుదల



తంగళ్లపల్లి: స్థానిక ఎన్నికల హడావుడి మొదలుకానున్న నేపథ్యంలో మండలవ్యాప్తంగా ఓటర్ల తుది జాబితాను ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ విడుదల చేశారు. మండలంలోని అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితాను వివరించారు. తంగళ్లపల్లిలో 38,700 పూర్తి ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 18,809, స్త్రీలు 19,891 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, నాయకులు రామచంద్రం, శ్రీధర్ రావు పాల్గొన్నారు.